**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 10.04.2026** **సమయం: 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. అస్సాం, కేరళ, పుదుచ్చేరి శాసన సభల ఎన్నికల్లో నిన్న పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూడు రాష్ట్రాలలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి.
2. నదుల పునరుజ్జీవం, కాలుష్య నియంత్రణపైన రాష్ట్రాలు సాధిస్తున్న ప్రగతిని కేంద్ర జలాశక్తి మంత్రిత్వ శాఖ నిన్న సమీక్షించింది.
3. పశ్చిమాసియా ఘర్షణల విషయంలో పాకిస్థాన్ కు నిష్పక్ష మధ్యవర్తిగా వ్యవహరించే అర్హత లేదని Israel విమర్శించింది.
4. Ipl క్రికెట్ లో నిన్న రాత్రి Lucknow Super Giants, Kolkata Knight Ridersని 3 వికెట్ల తేడాతో ఓడించింది, ఈ రోజు జరిగే మ్యాచ్ లో Rajasthan Royals Royal Challengers Bengaluru తో తలపడుతుంది,

.............................................................................

**ASSEMBLY ELECTIONS POLLING:**

అస్సాం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు మూడు రాష్ట్రాల్లోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ నిన్న దాదాపు ప్రశాంతంగా ముగిసింది. అస్సాంలో 85.38 శాతం, పుదుచ్చేరిలో 89.83 శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలియచేసింది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో ఇదే అత్యధిక పోలింగ్ శాతం. కేరళలో 78.03 శాతం పోలింగ్ నమోదైంది. ఉప ఎన్నికలలో కర్ణాటకలోని బాగల్‌కోట్ స్థానంలో 68.70 శాతం, దావణగెరె సౌత్‌లో 68.55 శాతం ఓటింగ్ జరిగింది. నాగాలాండ్‌లోని కోరిడాంగ్‌లో 82.21 శాతం, త్రిపురలోని ధర్మనగర్‌లో 80 శాతానికి పైగా ఓటింగ్

నమోదైంది. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ ఎస్.ఎస్. సంధు, డాక్టర్ వివేక్ జోషీలతో కలిసి లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ప్రాంతాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మొదటిసారిగా ఈ వెబ్‌కాస్టింగ్ సౌకర్యాన్ని అమలు చేశారు. ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా ఈసారి పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల రంగుల ఫోటోలు, మొబైల్ డిపాజిట్ సదుపాయాలు, కొత్తగా రూపొందించిన ఓటరు సమాచార స్లిప్పులు ప్రతి పోలింగ్ కేంద్రానికి గరిష్టంగా 1,200 మంది ఓటర్ల పరిమితి వంటి మార్పులను ప్రవేశపెట్టారు.

.......NSD

**MORN. PUDUCHERRY- VOTER TURNOUT:**

పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు నిన్న జరిగిన పోలింగ్‌లో అపూర్వ స్థాయిలో 89.87 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది గణాంకాల ప్రకారం, భారత యూనియన్‌లో విలీనమై 1964లో మొదటి అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పటి నుండి ఈ కేంద్రపాలిత ప్రాంతంలో నమోదైన అత్యధిక పోలింగ్ శాతం ఇదే. వృద్ధులు, వికలాంగులు, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల సిబ్బందితో కలిపి దాదాపు 13 వేల మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటితో పాటు 328 మంది సర్వీస్ ఓటర్లకు కూడా పోస్టల్ బ్యాలెట్లు జారీ చేశారు, వీరు మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు రోజు ఉదయం 8 గంటల వరకు తమ ఓటు వేయవచ్చు. వీటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే, మొత్తం ఓటింగ్ శాతం మరో 1.36 శాతం పెరిగి 91.23 శాతానికి చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. పోలింగ్ రోజున విలియనూర్, కాలపెట్, ఉళవర్కరై, మనవెలి కారైకాల్ నియోజకవర్గాల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు పంపిణీ చేస్తున్న ఘటనలను డ్రోన్ నిఘా ద్వారా గుర్తించారు.

.......NSD

**TN-ELECTIONEERING**:

తమిళనాడులో ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఎన్డీయే కూటమి తరపున ఓటర్లను ఆకట్టుకునేందుకు బీజేపీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, డాక్టర్ ఎల్.

మురుగన్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై వంటి స్టార్ క్యాంపెయినర్లు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే (AIADMK) నేత ఎడప్పాడి పళనిస్వామి, డీఎంకే (DMK) అధినేత తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్, సెంగోట్టయన్, ప్రేమలత విజయకాంత్, డాక్టర్ అన్బుమణి, కనిమొళి ఇతర నేతలు తమ తమ పార్టీల విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో ఉన్నారు.

.......NSD

**WB-MAMATA BANERJEE CAMPAIGN**:

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల సభలో మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ (SIR) ద్వారా ఓటర్ల జాబితా నుండి 90 లక్షలకు పైగా పేర్లను తొలగించి బెంగాల్‌ను హస్తగతం చేసుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నప్పటికీ, రాబోయే ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థి ఉషారాణి మోండల్‌కు మద్దతుగా మీనాఖాన్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, అన్ని మతాలకు వర్గాలకు చెందిన ప్రజల పేర్లను తొలగించారని ఆరోపించారు. తన వ్యక్తిగత చొరవతో ఇప్పటికే 32 లక్షల పేర్లను పునరుద్ధరించామని, మిగిలిన వారందరి పేర్లను కూడా చివరకు ఓటర్ల జాబితాలో చేరుస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీలను వేధిస్తున్నారని ఆరోపిస్తూ, ఒకవేళ ఆ రాష్ట్రాల్లోని బెంగాలీ మాట్లాడే వారిని చొరబాటుదారులుగా ముద్రవేస్తే, ఇతర రాష్ట్రాల నుండి పశ్చిమ బెంగాల్‌కు వచ్చే బీజేపీ నాయకులను కూడా అదే విధంగా పరిగణించాలని ఆమె హెచ్చరించారు.

.......NSD

**JAL SHAKTI- PROJECT REVIEW:**

రాష్ట్రాలలో నదుల పునరుజ్జీవనం కాలుష్య నియంత్రణ పురోగతిపై జలశక్తి మంత్రిత్వ శాఖ సమీక్ష నిర్వహించింది. మంత్రిత్వ శాఖకు చెందిన 21వ సెంట్రల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిన్న కలుందయు. కలుషితమైన నదీ తీరాల కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికల అమలు తీరును, ముఖ్యంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (STPs) ఉమ్మడి వ్యర్థజల శుద్ధి ప్లాంట్ల

(CETPs) పురోగతిని కమిటీ సమీక్షించిందని జలశక్తి మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఉన్న మురుగునీటి శుద్ధి మౌలిక సదుపాయాల పనితీరు, నిబంధనల పాటింపు, ఘన వ్యర్థాల నిర్వహణ చర్యలు పర్యావరణ ప్రవాహాలు (Environmental flows), వరద ముంపు ప్రాంతాల క్రమబద్ధీకరణకు సంబంధించిన అంశాలను కూడా కమిటీ పరిశీలించింది.

.......NSD

**MORN. JAISHANKAR MAURITIUS:**

భారత్ మారిషస్ దేశాల మధ్య భాగస్వామ్యం గత ఏడాది కాలంలో గణనీయమైన పురోగతిని సాధించిందని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. పోర్ట్ లూయిస్‌లో మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గూలంతో భేటీ అయిన అనంతరం డాక్టర్ జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ.. సముద్రయాన సహకారం, అభివృద్ధి భాగస్వామ్యం, ఆరోగ్యం, విద్య, సామర్థ్య పెంపుదల  ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు వంటి విస్తృత అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. మారిషస్ అభివృద్ధి ప్రాధాన్యతలకు అనుగుణంగా భారతదేశం తన మద్దతును కొనసాగిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. గత ఏడాది మార్చిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ ద్వీప దేశాన్ని సందర్శించినప్పుడు, ఇరు దేశాలు తమ సంబంధాలను 'మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచేందుకు అంగీకరించాయని విదేశీ వ్యవహారాల మంత్రి గుర్తు చేశారు. 9వ హిందూ మహాసముద్ర సదస్సులో పాల్గొనేందుకు డాక్టర్ జైశంకర్ నిన్న మారిషస్ చేరుకున్నారు.

.......NSD

**TRUMP-IRAN CEASEFIRE:**

ఇరాన్ సంఘర్షణకు సంబంధించిన ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందం సమర్థతపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణాకు సంబంధించి అంగీకరించిన నిబంధనలను ఇరాన్ పాటించడం లేదని ఆయన ఆరోపించారు. చమురు రవాణాను అనుమతించడంలో ఇరాన్ "చాలా అధ్వాన్నంగా" వ్యవహరిస్తోందని ట్రంప్

ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. అత్యంత కీలకమైన ఈ జలమార్గం గుండా వెళ్లే ట్యాంకర్లపై టెహ్రాన్ రుసుములను వసూలు చేస్తోందన్న వార్తల పట్ల ఆయన హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడానికి తమ మద్దతు ఉంటుందని వైట్ హౌస్ పునరుద్ఘాటించింది, అదే సమయంలో అంతర్జాతీయ నౌకలపై సుంకాలను విధించేందుకు ఇరాన్ సైన్యం చేసే ఏ ప్రయత్నాన్నైనా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపింది.

.......NSD

**ISRAEL CRITICISE PAK:**

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ తీవ్రంగా విమర్శించింది. ఆ వ్యాఖ్యలు "అత్యంత దారుణంగా" ఉన్నాయని పేర్కొంటూ, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య తటస్థ మధ్యవర్తిగా పాకిస్థాన్ విశ్వసనీయతను ఇజ్రాయెల్ ప్రశ్నించింది. శాంతిని నెలకొల్పే మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఏ ప్రభుత్వం నుండైనా, ముఖ్యంగా ఇజ్రాయెల్ విధ్వంసానికి పిలుపునిచ్చే ఇటువంటి వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సోషల్ మీడియాలో ఇజ్రాయెల్‌ను విమర్శిస్తూ ఖవాజా ఆసిఫ్ చేసిన వివాదాస్పద రెచ్చగొట్టే వ్యాఖ్యల నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ విధంగా స్పందించింది.

.......NSD

**IPL:**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో లక్నో సూపర్ జెయింట్స్ 3 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఓడించింది. చివరి బంతి వరకు సాగిన ఈ మ్యాచ్‌లో 182 పరుగుల లక్ష్యాన్ని లక్నో సూపర్ జెయింట్స్ ఆఖరి బంతికి 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక ఈరోజు జరగనున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు గౌహతిలోని ఏసీఏ (ACA) స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది.

.......NSD

**ASSEMBLY ELECTIONS POLLING:** Polling for Assembly elections in Assam, Kerala and Puducherry, along with by-elections in four Assembly constituencies across three states, remained largely peaceful yesterday. According to the Election Commission, Assam recorded a voter turnout of 85.38 percent, while Puducherry saw 89.83 percent—both the highest ever in their Assembly election history. In Kerala, polling stood at 78.03 percent. In the by-elections, Karnataka's Bagalkot seat registered 68.70 percent turnout, while Davanagere South recorded 68.55 percent. Koridang in Nagaland saw 82.21 percent voting, and Dharmanagar in Tripura recorded over 80 percent turnout. Chief Election Commissioner Gyanesh Kumar, along with Election Commissioners Dr. S.S. Sandhu and Dr. Vivek Joshi, monitored the polling process through live webcasting, which was implemented at all polling stations in these regions for the first time. Several voter-friendly measures were introduced, including colour photographs of candidates on EVM ballot papers, mobile deposit facilities, redesigned voter information slips, and a cap of 1,200 voters per polling station.

**MORN. PUDUCHERRY- VOTER TURNOUT:** In Puducherry, an unprecedented voter turnout of 89.87 per cent was recorded in yesterday's voting for the Assembly Elections. As per the final figures released by Election Commission, it is the highest ever recorded polling percentage in the Union Territory since its merger with India and the first Assembly election held in 1964. Nearly, 13 thousand voters including senior citizens, persons with disabilities, and government personnel engaged in election and essential services, exercised their franchise through postal ballots. Postal ballots have also been issued to 328 service voters, who can cast their votes till 8 a.m. on the counting day, May 4. With these, the overall turnout is expected to increase by around 1.36 per cent making the total polling percentage 91.23. On the polling day drone surveillance helped to detect instances of cash distribution to influence voters in Villianur, Kalapet, Uzhavarkarai, Manavely, and Karaikal constituencies. Election Commission seized over 1,18,000 rupees in connection with these violations.

**TN-ELECTIONEERING**: Electioneering is in full swing in Tamil Nadu with

star campaigners Senior BJP leaders and Union Ministers Piyush Goyal, Dr. L. Murugan, State BJP's former leader Annamalai are wooing voters for the NDA alliance. AIADMK leader Edappadi Palanisamy, DMK Chief and Chief

Minister of Tamil Nadu MK Stalin, Udhayanidhi Stalin, Sengottaiyan, Premalatha Vijaykant, Dr. Anbumani, Kanimozhi and many others are criss crossing the state garnering votes for their parties.

**WB-MAMATA BANERJEE CAMPAIGN**: Trinamool Congress Chief and

Chief Minister Mamata Banerjee today asserted that her party will emerge victorious in the upcoming elections despite the BJP's alleged attempts to capture Bengal by deleting over 90 lakh names from the voter list through SIR. Addressing a public meeting in Minakhan in support of candidate Usharani Mondal, the Chief Minister claimed that names of people from all religions and communities were removed. She also claimed that through her personal initiative, 32 lakh names have already been restored, and she vowed that everyone will eventually be included in the rolls.Accusing other states of persecuting Bengalis, the Chief Minister warned that if Bengali speakers in those states are labeled as infiltrators, then BJP leaders arriving in West Bengal from other states should also be treated as such.

**JAL SHAKTI- PROJECT REVIEW:** The 21st Central Monitoring Committee Meeting (Part-II) of Ministry of Jal Shakti today reviewed the progress of States on river rejuvenation and pollution abatement. Jal Shakti Ministry said that the Committee reviewed the status of implementation of Action Plans for polluted river stretches, including progress of Sewage Treatment Plants (STPs) and Common Effluent Treatment Plants (CETPs). It also inspected the functioning and compliance status of existing sewage treatment infrastructure, solid waste management interventions, and issues related to environmental flows and floodplain regulation. The status of submission of action plans for management of pollution in coastal areas, as well as the functioning of River Rejuvenation Committees was also reviewed.

**MORN. JAISHANKAR MAURITIUS:** External Affairs Minister Dr. S. Jaishankar has said, the partnership between India and Mauritius has seen significant progress over the past year. Speaking to the media after meeting Mauritian Prime Minister Navin Ramgoolam, in Port Louis, Dr. Jaishankar said, discussions covered a wide range of areas, including maritime cooperation, development partnership, health, education, capacity building

and people-to-people ties. He reiterated India's continued support to Mauritius in line with its development priorities. Dr. Jaishankar arrived in Mauritius yesterday to attend the 9th Indian Ocean Conference. The External Affairs Minister noted that during Prime Minister Narendra Modi's visit to island nation in March last year, both countries agreed to elevate ties to an enhanced strategic partnership.

**TRUMP-IRAN CEASEFIRE:** US President Donald Trump has raised concerns over the effectiveness of the ongoing ceasefire linked to the Iran conflict, alleging that Iran is not adhering to agreed terms regarding the flow of oil through the Strait of Hormuz. In a social media post, Trump said, Iran was doing a "very poor job" in allowing oil shipments. He warned against reports of Tehran charging fees on tankers passing through the crucial waterway. The White House has reiterated its support for keeping the Strait of Hormuz open as part of the ceasefire arrangement, while opposing any attempt by Iran's military to impose tolls on international shipping.

**ISRAEL CRITICISE PAK:** Israel has strongly criticised remarks made by Pakistan's Defence Minister Khawaja Asif, calling them "outrageous" and questioning Pakistan's credibility as a neutral mediator in ongoing middle east tensions. In a statement, the Israeli Prime Minister's Office said, calls for Israel's annihilation are unacceptable from any government, particularly one positioning itself as a facilitator of peace. The response came after Mr. Asif made controversial comments on social media, referring to Israel in highly critical terms and making remarks widely condemned as inflammatory.

**IPL:** In IPL Cricket, Lucknow Super Giants defeated Kolkata Knight Riders by 3 wickets in a thrilling last-ball finish at Eden Gardens last night. Chasing a target of 182 runs, Lucknow Super Giants reached the total on the final delivery with three wickets in hand. In today's fixture, Rajasthan Royals will face Royal Challengers Bengaluru at ACA Stadium. The match is scheduled to begin at 7:30 PM.